- నాలుగు నెలల మనవడికి రూ.240 కోట్ల గిఫ్ట్
- బెంగళూరులో రోజు 50 కోట్ల లీటర్ల నీటి కొరత
- కేరళ కవి ప్రభవర్మకు 'సరస్వతీ సమ్మాన్'
- మహారాష్ట్రలో తెలుగు సాహిత్య అకాడమీ
- మొబైల్ పోర్టబిలిటీకి ట్రాయ్ కొత్త నిబంధనలు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





హైకోర్టుకు కొత్తగా ఇద్దరు జడ్జిలు

జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ సుజయ్‌పాల్‌ను నియమిస్తూ ఉత్తర్వులు ›10


మంగళవారం TUESDAY 19.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 264 ‖ వెల (Price) రూ.6.50


దశమి

మంగళవారం, సూర్యోదయం: 6-21, సూర్యాస్తమయం: 6-27. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: దశమి రాత్రి 12-22 వరకు. నక్షత్రం: పునర్వసు రాత్రి 8-10 వరకు. వర్జ్యం: ఉదయం 7-10 నుంచి ఉదయం 8-55 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 5-00 నుంచి మర్నాడు ఉదయం 6-45 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 4-55 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-46 నుంచి ఉదయం 9-34 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-11 నుంచి రాత్రి 11-59 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-34 నుంచి సాయంత్రం 7-18 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## గవర్నర్ తమిళిసై రాజీనామా

**ప్రత్యక్ష రాజకీయాల వైపు అడుగులు**

**తొలినుంచీ వివాదాస్పద నిర్ణయాలు**

**ఫక్తు రాజకీయ నేతలా వ్యవహారం**

**కేసీఆర్ ప్రభుత్వంపై అడుగడుగునా కక్ష**

**ప్రొటోకాల్ పేరుతో నానా రాద్ధాంతం**

**పార్టీపై, ప్రభుత్వంపై రాజకీయ వ్యాఖ్యలు**

**ఎమ్మెల్సీలు, బిల్లుల ఆమోదానికి అడ్డుకట్ట**

**తమిళనాడు నుంచి లోక్‌సభ బరిలోకి!**

హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): వివాదాల గవర్నర్‌గా పేరు సంపాదించుకున్న తమిళిసై సౌందర్‌రాజన్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు తన రాజీనామా లేఖను పంపగానే ఆమె ఆమోదించారు. రాజ్యాంగబద్ధ పదవికి రాజీనామా చేసిన ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లో మళ్లీ అడుగిడబోతున్నారు. తమిళనాడు నుంచి ఆమె బీజేపీ టికెట్‌పై లోక్‌సభకు పోటీచేయనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. పార్టీ అధిష్ఠానం హామీతోనే ఆమె గవర్నర్ పదవికి రాజీనామా చేసినట్టు తెలిసింది. 2019 సెప్టెంబర్ 8న తమిళిసై తెలంగాణ గవర్నర్‌గా నియమితులయ్యారు. తొలుత › 11వ పేజీలో



› 7

## రష్యా అధ్యక్షుడిగా మళ్లీ పుతిన్

87 శాతం ఓట్లతో ఘన విజయం

మరో ఆరేండ్లపాటు అధికారం

పదవీకాలం పూర్తయితే అత్యధిక కాలం పాలించిన నేతగా రికార్డు

శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

ఎన్నికలు బూటకమన్న పశ్చిమదేశాలు



› 9

## కుక్కల్లో విస్తరిస్తున్న పార్వో వైరస్

**ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల్లో వెలుగులోకి..**


**కుక్కల నుంచి చిన్నారులకు వైరస్ వ్యాప్తి!**

## తొలిరోజే ముగ్గురు ఇన్విజిలేటర్లపై వేటు

**'పది' పరీక్షల విధుల నుంచి తొలగింపు**

**నాలుగు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు**

**99% మంది విద్యార్థుల హాజరు** › 9



నాటి ఉద్యమకాలంలో అనివార్యంగా నేను కొన్ని మాటలు అనాల్సి వచ్చిందే తప్ప.. ఇట్లా ఎట్లబడితే అట్ల అసభ్యంగా బూతు కూతలకు దిగలేదు. పరుష పదాలతో దురుసు మాటలతో తిట్టలేదు. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు ఓడినా, గెలిచినా ఒక్కతీరుగా ఉండాలె.

*అగాధంలో ఉన్న తెలంగాణకు బీఆర్‌ఎస్ పాలనలో ధైర్యం వచ్చింది. 'ఉన్నవి ఎలాగూ పోవు.. వచ్చేటాయన ఎక్కువిస్తాడేమోనని జనం ఆశకు పోయి మోసపోయింద్రు. ఇప్పుడు వాస్తవం అర్థమవుతున్నది. మూణ్నెళ్లకే ముక్కు ఇరుస్తున్నరు. ఒకసారి ఓడితే నష్టమేమీలేదు. గాడిద వెంబడి పోతేనే కదా గుర్రాల విలువ తెలిసేది.*

**- కేసీఆర్**

ఎంత ప్యాకేజీ తీసుకున్నావని చాలామంది అడుగుతున్నారు. నేను ప్యాకేజీ తీసుకునేవాడిని అయితే, అధికార పార్టీ గేట్ల దగ్గర కూర్చొనేవాడిని కదా. నేను ప్రశ్నించడానికి వచ్చినవాడిని. తెలంగాణ పునర్నిర్మాణం అనే యజ్ఞంలో భాగస్వామ్యం కావటం కోసం వచ్చాను. దొంగ ఆస్తులను రక్షించుకుందామని వచ్చినవాడిని కాదు. భయంతో వేరే పార్టీలో చేరేవాడిని అంతకంటే కాదు. ముఖ్యమంత్రి గేట్లు తెరిస్తే చాలామంది పిరికిపందలు, అసమర్థులు, స్వార్థపరులు గొర్రెల్లా ఉరుకుతున్నరు. ఆ గొర్రెల మందలో ప్రవీణ్‌కుమార్ ఒకడు కాదు.

**- ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్**



# బహుజనమై గెలుద్దాం

**దళితబంధు పథకంతో నష్టం జరిగిందన్నది వాస్తవం కాదు**

**దళితసమాజం ఎందుకు పాజిటివ్‌గా తీసుకోలేదో విశ్లేషించాలి**

**శూన్యంనుంచి సుడిగాలి సృష్టించాం.. చైతన్యాన్ని ఆగం కానివ్వం**

**కష్టాలను తట్టుకొని నమ్మిన సిద్ధాంతం కోసం ముందుకుసాగాలె**

**దేశానికే ఆదర్శంగా సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినం**

**యువనాయకత్వం ఎదగాలి.. వచ్చిపోయేటోళ్లు అవసరంలేదు**

**పార్టీ నిర్మాణం చేసుకుందాం.. త్వరలోనే కమిటీలు వేసుకుందాం**

**బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్‌ను త్వరలో ప్రకటిస్తాం**

**ఆర్ఎస్పీని బీఆర్ఎస్‌లోకి స్వాగతించిన పార్టీ అధినేత కేసీఆర్**

హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): తెలంగాణ చైతన్యాన్ని ఆగం కానివ్వబోమని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ బహుజన రాష్ట్ర సమితిగా తెలంగాణలోని దళిత, బహుజన వర్గాలకు గొంతుగా నిలుస్తుందని అన్నారు. కమిట్‌మెంట్‌తో ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ ఉండదని తెలిపారు. తన రాజకీయ జీవితంలో 14 ఏండ్లు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, 10 ఏండ్లు తెలంగాణ రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కోసం అహోరాత్రులు శ్రమించానని చెప్పారు. తెలంగాణ › 2వ పేజీలో

## రేవంత్.. వార్నింగ్‌లు బంద్‌చెయ్

గేట్లెత్తితే ఉరికే గొర్రెల్లో ఒకడిని కాదల్చుకోలేదు

తెలంగాణవాదం, బహుజనవాదం రెండూ ఒక్కటే

- కేసీఆర్‌లాగే నేనూ మడమ తిప్పను
- మీడియా దుష్ప్రచారంతో మోసపోయి ప్రజలు తప్పుడు నిర్ణయం తీసుకున్నరు
- కాంగ్రెస్ పాలనలో ప్రజల అవస్థల్ని చూస్తే బాధేస్తున్నది: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ › 2

# దానంపై అనర్హత వేటు వేయాలి

శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు బీఆర్‌ఎస్ ఫిర్యాదు

పార్టీ మారినోళ్లను రాళ్లతో కొట్టమన్నావు కదా రేవంత్..! మరి చేర్చుకున్న నిన్ను ఏం చేయాలి?.. కౌశిక్‌రెడ్డి ప్రశ్న

తాము గేట్లు తెరిస్తే కాంగ్రెస్ భూస్థాపితమేనని హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): పార్టీ మారిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై పార్టీ ఫిరాయింపుల కింద అనర్హత వేటు వేయాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు బీఆర్‌ఎస్ పార్టీ విజ్ఞప్తిచేసింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం బీఆర్‌ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం ఆయన స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కలుసుకున్నారు. స్పీకర్‌ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాలేరు › 10వ పేజీలో



పార్టీ మారిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

## గోడదూకిన హిమాచల్ ఎమ్మెల్యేల అనర్హతపై స్టేకు సుప్రీం నిరాకరణ

**అసెంబ్లీ సమావేశాలకు అనుమతించరాదని ఆదేశాలు** › 7

**నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని స్పీకర్‌కు నోటీసులు**

- **బోరు కోసం.. ఊరు విరాళం**



*జోగులాంబ గద్వాల జిల్లా సంకాపురం తాగునీటికి అలమటిస్తున్నది. గ్రామానికి నీరందించే బోరు మోటరు పాడైపోయింది. నాలుగురోజులుగా గ్రామస్థులు మంచినీటి కోసం తల్లడిల్లుతున్నారు. పది రోజుల కిందట కూడా ఇలాగే కాలిపోగా.. యువకులు, స్థానికులు విరాళాలు సేకరించి మోటర్ మరమ్మతు చేయించారు. మళ్లా కాలిపోయింది. సర్పంచుల పదవీకాలం ముగియడం, అధికారులు పట్టించుకోకపోవడంతో రిపేరు కోసం గ్రామస్థులే నడుంబిగించారు. ఇంటికి రూ.200 చొప్పున చందాలు వేసుకున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాలేదని పంచాయతీ కార్యదర్శి చెప్తున్నారు.*

*-అయిజ రూరల్*

# సాగర్‌పై ఆంక్షలు

విద్యుత్తు కేంద్రాల మరమ్మతులు వారానికి ఒక్కరోజే

పవర్‌హౌజుల్లో 3 నెలల్లోనే పూర్తిచేయాలి

నిర్ణీత సంఖ్యలోనే సిబ్బందికి అనుమతి

అత్యవసరమైనా సమాచారం ఇవ్వాల్సిందే

ప్రమాదాలకు బాధ్యత మాది కాదు

డ్యాంపైకి టీఎస్, ఏపీ జెన్‌కో అధికారుల రాకపోకలకు ఆంక్షలతో అనుమతులు

**ఇరు రాష్ట్రాలకు కేఆర్‌ఎంబీ తాజా లేఖలు**

హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): నాగార్జునసాగర్ కుడి, ఎడమగట్టు, ప్రధాన విద్యుత్తు కేంద్రాలకు సంబంధించి మరమ్మతులు, నిర్వహణ పనులను వారంలో ఒకరోజు మాత్రమే చేసుకోవాలని, మొత్తంగా 3 నెలల్లో సంబంధిత పనులను పూర్తిచేసుకోవాలని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) ఆంక్షలు విధించింది. అందుకు అనుగుణంగా డ్యాంపై టీఎస్, ఏపీ జెన్‌కో అధికారుల రాకపోకలను కొనసాగించేందుకు షరతులుతో అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు ఇరు రాష్ట్రాలకు తాజాగా › 10వ పేజీలో

## రాళ్లవాన బీభత్సం

రాజన్న సిరిసిల్ల, మెదక్ జిల్లాల్లో వడగండ్ల వాన

ఇండ్ల పైకప్పులు ధ్వంసం › 10

విద్యుత్తు సరఫరాకు బ్రేక్

## తెలంగాణకు ఎల్లో అలర్ట్

4 రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు

30-40 కి.మీ వేగంతో గాలులు

పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం

భారత వాతావరణ శాఖ హెచ్చరిక › 10

# 85 ఏండ్లు దాటితే ఇంటి నుంచి ఓటు

ఏప్రిల్ 22 వరకు దరఖాస్తుకు అవకాశం

హోమ్ ఓటింగ్‌కు దివ్యాంగులు కూడా అర్హులే

కొత్త ఓటర్ల నమోదుకు ఏప్రిల్ 15 వరకు చాన్స్

ఎన్నికల విధుల్లో రెండు లక్షల మంది సిబ్బంది

ఈ-పేపర్లలో యాడ్స్‌కూ అనుమతి తప్పనిసరి

రోడ్‌షోలకు స్కూల్ పిల్లలను తీసుకొనిరావొద్దు

రాత్రి 10 గంటల వరకే ప్రచారానికి అనుమతి

రిటర్నింగ్ ఆఫీసర్లకే పోస్టల్ ఓట్ల ముద్రణ బాధ్యత

మీడియా సమావేశంలో సీఈవో వికాస్‌రాజ్




హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నదని సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. ఎన్నికల బందోబస్తు కోసం 60 వేల మంది పోలీసులతోపాటు 145 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయని తెలిపారు. ఇంటినుంచే ఓటు వేయాలనుకునేవారి నుంచి దరఖాస్తుల స్వీకరణ సోమవారం నుంచే ప్రారంభమైందని, అర్హులైనవారు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సోమవారం ఆయన బీఆర్‌కేఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హోం ఓటింగ్ కోసం ఫారం డీ అందజేయాలని, ఈ దరఖాస్తులు గ్రామ కార్యదర్శి లేదా బీఎల్‌వో వద్ద అందుబాటులో ఉంచామని చెప్పారు. 85 ఏండ్ల › 12వ పేజీలో

## బెంగాల్ డీజీపీపై ఈసీ వేటు

ఆరు రాష్ట్రాల హోం మంత్రిత్వశాఖ కార్యదర్శుల తొలగింపునకు ఆదేశం › 7

లోక్‌సభ ఎన్నికల వేళ కీలక నిర్ణయం



## ఆటో నడవక.. పూట గడవక..

**ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్ బలవన్మరణం**

**మూడు ఎకరాలు కౌలుకు తీసుకోగా పంటనష్టం**

**అప్పులకు తోడు ఉపాధి కోల్పోయి మనోవేదన**

**గడ్డిమందు తాగి గాజుల శంకరయ్య ఆత్మహత్య**

**భూపాలపల్లి జిల్లా ఇప్పలపల్లిలో విషాదం**

మహదేవపూర్ (మల్హర్), మార్చి 18: ఆర్థిక ఇబ్బందులతో మరో ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఇప్పలపల్లిలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై నరేశ్, మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గాజుల శంకరయ్య (53) ఫైనాన్స్‌లో ఆటో కొని నడుపుకుంటూనే, మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంట వేశాడు. కొంతకాలంగా ఆటో సక్రమంగా నడవకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. పంట పెట్టుబడి కోసం సుమారు రూ.లక్ష ఖర్చు చేశాడు. దిగుబడి లేక నష్టం వాటిల్లింది. పంట › 11వ పేజీలో

## కరెంట్ కాటుకు రైతు బలి

మోటరు విద్యుత్తు తీగ తలగడంతో షాక్

మహబూబాబాద్ జిల్లా తాళ్లతండాలో విషాదం › 10



# ఈడీది ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే

- సమన్లు ఇవ్వబోమంటూ కోర్టుకు చెప్పి మాటమీరి అక్రమంగా అరెస్టు చేశారు
- ఇది కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే
- సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత పిటిషన్
- నేడు విచారణ జరుపనున్న ధర్మాసనం

హైదరాబాద్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): ఈడీ తనను అరెస్ట్ చేయడం ద్వారా కోర్టు ధిక్కరణకు పాల్పడిందని ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కవిత తరఫున న్యాయవాది మోహిత్‌రావు సోమవారం ఉదయం 6:30 గంటలకు ఆన్‌లైన్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారని కవిత పేర్కొన్నారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని స్వయంగా కోర్టులోనే చెప్పారని గుర్తుచేశారు. ఆ మాటను మీరి అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈడీ చర్యలను కోర్టు ధిక్కరణకు పాల్పడినట్టుగా భావించి, సంస్థపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగే అవకాశం ఉన్నది. మరోవైపు ఈడీ సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ కవిత నిరుడు మార్చిలో దాఖలుచేసిన రిట్ పిటిషన్‌పై విచారణ కూడా మంగళవారం జరుగనున్నది .ఈ నేపథ్యంలో › 2వ పేజీలో